# పండ్ల తోటలు నాటే పద్ధతి






ఫల పరిశోధనా స్థానం

ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం

సంగారెడ్డి, మెదక్ జిల్లా.

## పండ్ల మొక్కలు నాటే విధానం

పండ్ల చెట్లు బహువార్షికాలు మరియు ఎక్కువ కాలం దిగుబడినిచ్చే పంటలు, కావున నేలలు, రకాలు, వాతావరణం, నీటి వసతి, మార్కెట్టు సౌకర్యం గురించి తెలుసుకొని తోటలు నాటాలి.

## తోటలు పెంపకానికి అనువైన నేలలు మరియు నీరు

- ఎంపిక చేసిన స్థలంలో భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించాలి.
- తోటలు పెంపకానికి 3 అడుగుల లోతు, 3 అడుగుల పొడవు, వెడల్పుగల గొయ్యిని తవ్వి ప్రతి అడుగుకు ఒక నమూనా సేకరించాలి.
- నీరు నిలువని, సారవంతమైన నేలలు శ్రేష్ఠం. తక్కువ లోతుగల నేలలు మరియు రాతిపొర లిగిన నేలలు పండ్లతోట పెంపకానికి పనికిరావు.
- పండ్లతోటలకు సాగు నీటిలో క్లోరైడ్ మరియు బైకార్బోనేట్‌లు తక్కువ ఉండాలి.



# సిఫారసు చేయబడిన రకాలు



## మామిడి



### కోత రకాలు :

బేనిషాన్ (బంగినపల్లి), దశేరి,
తోతాపరి, కేసరి, సువర్ణ రేఖ, హిమాయత్



### రసాలు :



చిన్నరసం, పెద్దరసం,
చెరకురసం, నవనీతం.

### పచ్చడి రకాలు :



జలాల్, తెల్లగులాబి, ఆమిని.



### హైబ్రిడ్ రకాలు :

మల్లిక, నిలేషాన్,
మంజీర, ఆమ్రపాలి, రత్న

### పునాస రకాలు :



రాయల్ స్పెషల్,
బొబ్బిలి పునాస,
బారామసి



**తియ్య మామిడి రకాలు :**

షాజహాన్,

నూజివీడు తియ్యమామిడి,

యలమందల తియ్యమామిడి

| | |
|---|---|
| **జామ** | **అలహాబాద్ సఫేదా** |
| | **లోక్నో - 49** |
| | **సఫేద జమ్** |
| **సపోట** | **కాలిపత్తి** |
| | **పాల** |
| | **ద్వారపూడి** |
| **సీతాఫలం** | **బాలానగర్** |
| | **అటిమోయ × బాలానగర్** |
| | **అటిమోయ** |

## తోట నాటుటకు ప్రణాళిక ("లే అవుట్") వేయుట :

- నేలను 2-3 సార్లు బాగా దున్ని చదును చేయాలి.
- మొక్కలను చతురస్రం లేదా దీర్ఘచతురస్రంలో నాటుకోవాలి. దీర్ఘచతురస్రం పద్ధతిలో నాటేటప్పుడు మొక్కల వరుసలు ఉత్తర-దక్షణ వైపు ఉండేటట్లు చూడాలి.
- పొలం చుట్టూ కంచెను వేయాలి. కంచె లోపల సరుగుడు, నీలగిరి, సిల్వర్ ఓక్, టేకు, వెదరు వంటి మొక్కలను నాటి తోటను ఈదురు గాలి నుండి కాపాడవచ్చు మరియు పూత కాపు రాలకుండా నివారించవచ్చు.

## గుంతలను తీయుట మరియు నింపుట

- గుంతలను మొక్కలను నాటడానికి 3-4 వారాల ముందే త్రవ్వాలి.
- నేల తీరు, పండ్ల రకాన్ని బట్టి సఫార్సు చేసిన ఎడంలో గుంతల ను త్రవ్వాలి. పట్టిక 1 (సారవంతమైన నేలలో ఎక్కువ దూరంలో మరియు తేలికపాటి ఎర్రనేలలలో తక్కువ దూరంలో గుంతలు త్రవ్వాలి.)
- గుంతలు తీసేటప్పుడు పై మట్టిని, లోపొరలలోని మట్టిని వేరుగా కుప్పలు పోయాలి. పై పొర మట్టికి, గుంత పరిమాణం బట్టి 20-50 కిలోలు బాగా చివికిన ఎరువు, 1-2 కిలోల సూపర్ ఫాస్ఫేటు + కార్బోఫ్యూరాన్ గుళికలు 50 గ్రా. (చెదల నివారణకు) లేదా సెవిన్‌పొడి కలిపి నింపాలి.
- మట్టి తిరిగి గుంతలలో నింపిన తరువాత నీరు పెట్టాలి. దీనివలన మట్టి గుంతలలో సర్దుకుంటుంది.





## పండ్ల రకాన్ని బట్టి మొక్కల మధ్య సిఫార్సు చేసిన దూరం.

| క్రమ సంఖ్య | రకం | మొక్కల మధ్య దూరం (మీటర్లు) | ఎకరానికి మొక్కల సంఖ్య | గుంతల పరిమాణం (మీటర్లు) |
|---|---|---|---|---|
| 1. | మామిడి | 10 × 10 | 42 | 1 × 1 × 1 |
| | | 9 × 9 | 50 | |
| | | 8 × 8 | 63 | |
| | | 7.5 × 7.5 | 72 | |
| 2. | జామ | 7 × 7 | 82 | 0.60 × 0.60 |
| | | 6 × 6 | 111 | |
| 3. | సపోట | 10 × 10 | 42 | 1 × 1 × 1 |
| | | 9 × 9 | 50 | |
| | | 8 × 8 | 63 | |
| 4. | సీతాఫలం | 5 × 5 | 160 | 0.60×0.60×0.60 |

## అంటు మొక్కల ఎంపిక

- మొక్కలను నమ్మకమైన నర్సరీ నుండి సేకరించుకోవాలి.
- చీడపీడలు ఆశించని అంటు మొక్కలను సేకరించుకొని నాటుకోవాలి.
- ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరాల వయస్సు ఉన్న మొక్కలను ఎంపిక చేసుకోవాలి.

## మొక్కలు నాటే పద్ధతి

- అంటుమొక్కను మట్టిగడ్డతో సహా కవరును చింపి తీసి గుంత మధ్యలో నాటి మట్టిని గట్టిగా నొక్కాలి.
- నాటిన వెంటనే నీరు పోయాలి.
- మొక్కను నాటేటప్పుడు అంటు భాగము భూమి పైకి 10-15 సెం.మీ. ఉండేటట్లు నాటుకోవాలి.






## మొక్క నాటిన తరువాత జాగ్రత్తలు

- మొక్కలు నాటిన మొదటి 2 సంవత్సరాలు నీరు తప్పనిసరిగా పెట్టాలి. డ్రిప్ నీటి పద్ధతిలో నీరు ఇచ్చు వలన నీరు ఆదా అవుతుంది.
- వేరు మూలం (రూట్ స్టాక్) నుండి వచ్చే కొమ్మలను ఎప్పటికప్పుడు కత్తిరించి తీసివేయాలి.
- మొక్కలు నాటిన వెంటనే కర్ర పాతి మొక్కదీ ఊతమివ్వాలి.
- నాటిన తరువాత పాదులు తయారు చేసి కలుపును పెరగకుండా చూడాలి.
- ఎండాకాలంలో మొక్క పాదులలో ఎండుటాకులతో మల్చింగ్ చేయుటవలన భూమిలో తేమ ఆరిపోకుండా ఉంటుంది.
- ఆకు తొలుచు పురుగులు మరియు ఆకుమచ్చ నివారణకు డైమిథోయేట్ (2 మి.లీ.) లేదా మోనోక్రోటోఫాస్ (1.6 మి.లీ.) + బావిస్టిన్ (1 గ్రాము) లీటరు నీటికి కలిపి మొక్కలు తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మొక్కలు బాగా పెరుగుటకు కొత్తగా వచ్చే చిగురుటాకులపై 1% పాలిఫీడ్ లేదా డి.ఎ.పి. పిచికారి చేయాలి.

Compiled by :

Dr. Ganta Sathyanarayana Reddy
Senior Scientist & head (Horticulture)

Dr. A Girwani
Scientist (Horticultre)

Dr. D. Anitha Kumari
Scientist (Entomology)

Fruit Research Station, Sangareddy,
Published by FRS Sangareddy, Medak District.
Andhra Pradesh.